నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
ఆదివారం | మార్చి 09, 2025 | www.navatelangana.com

## పెంచుడు.. తుంచుడు



- రోడ్ల విస్తరణలో చెట్లు నేలమట్టం

నవతెలంగాణ-సదాశివనగర్

పచ్చదనం పెంపొందించే చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఒక వైపు మొక్కలు నాటిస్తూ వాటిని సంరక్షిస్తుంటే.. మరో వైపు ఏపుగా పెరిగిన చెట్లను వివిధ కారణాలతో నరికేస్తున్నారు. మండల కేంద్రంలో డబుల్ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరు పక్కల చెట్లను నరికి వేస్తున్నారు. ప్రభుత్వం డబ్బులు పెట్టి రోడ్డుకు ఇరుపక్కల మొక్కలు నాటారు. లక్షలు వెచ్చించి వాటిని పెంచేందుకు చర్యలు తీసుకుంది. కానీ తీరా అవి పెరిగిన తర్వాత రోడ్డు విస్తరణకు నరికేయడం గమనార్హం. దీంతో లక్షలాది రూపాయల ప్రజాధనం వృథా అవుతుందని, పచ్చదనం దూరమవుతుందని స్థానికులు వాపోతున్నారు. మొక్కలు నాటే ముందు సరైన ప్రాంతం ఎంచుకోవాలని సూచిస్తున్నారు.

## పొలంబాట చేపట్టిన విద్యుత్ అధికారులు



నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలంలోని సర్వాపూర్ సెక్షన్‌లో గల పేట్ సంగెంలో శనివారం విద్యుత్ అధికారులు పొలం బాట చేపట్టారు. గ్రామంలో గల ఎస్ఎస్-10,100 కెవిఎ ట్రాన్స్ఫార్మర్ వద్ద లూస్ లైన్స్, వంగిన స్థంబాలను సరిచేసినట్టు ఎల్లారెడ్డి డిఈ విజయ సారథి తెలిపారు. ప్రతి ఒక్క రైతు మోటర్ల వద్ద కెపాసిటీర్స్ బిగించుకోవాలని, ఏదైనా విద్యుత్ మరమ్మతులు ఉంటే నేరుగా చేయొద్దని.. సిబ్బందికి సూచించాలని చెప్పారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోని పనిచేయాలని సిబ్బందికి సూచించారు. విద్యుత్ శాఖ సిబ్బందితో మాత్రమే పని చేయించుకోవాలని రైతులకు సూచించారు, ఐఎస్ఐ మార్క్ కలిగిన పంపుసెట్లనే వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డి ఈ వై. విజయ సారథి, డీఇటి ప్రభాకర్ రావు, ఏ డీ టి చికోటి మల్లేశం, ఏఈ లక్ష్మయ్య, లైన్మెన్ డి. తిరుపతి రెడ్డి, ఎల్ శంకర్ ఏ ఎల్ ఎంలు కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవం పురస్కరించుకొని వివిధ రంగాలోల వారు చేస్తున్న కృషిని, సేవలను కొనియాడుతూ ఆకాశానికి ఎత్తేసినంత పని చేస్తారు.. కానీ వారు సమస్యలు ఎదుర్కొంటుంటే పరిష్కారానికి చొరవ మాత్రం చూపడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పల్లెదవాఖాన పక్కన బెల్ట్‌షాప్ ఉండటంతో అక్కడ మద్యం సేవిస్తున్న పలువురు మందుబాబులో పక్కనే ఉన్న ఆస్పత్రిలో వీరంగం సృష్టిస్తున్నారు. మద్యం సేవించి తమకు జ్వరం వచ్చిందని, నెత్తి నొస్తుందని ఆస్పత్రికి వెళ్తూ మహిళా వైద్యులకు, సిబ్బందికి ఇబ్బందులు గురి చేస్తున్నారు. దీనికి తోడు ఆస్పత్రి ప్రాంగణంలోనే మద్యం సేవిస్తుండటంతో మహిళా వైద్య సిబ్బంది, పల్లె దావఖానకు వచ్చే రోగులు, బాలింతలు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. ఇంత జరుగుతున్నా చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిన పోలీస్, ఎక్సైజ్ శాఖ అటువైపు కన్నెత్తి చూడటం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మహిళా దినోత్సవం సందర్భంగా ఊదరగొట్టే ప్రసంగాల కంటే.. ఇలాంటి సమస్యలను పరిష్కరించి మహిళలకు అండగా ఉన్నామనే సందేశం ఇవ్వాలని మండల వాసులు డిమాండ్ చేస్తున్నారు.

### మహిళా వైద్యుల కంటే మందు బాబులే ముఖ్యమా..?

- విచ్చలవిడిగా బెల్ట్ షాప్ దందా
- 'మద్యం ప్రాంగణంగా' మారిన ఆరోగ్య సబ్ సెంటర్
- చర్యలకు ఆమడ దూరంలో పోలీస్, ఎక్సైజ్ శాఖ
- ఒక వైపు మహిళా దినోత్సవ వేడుకలు..
- మరోవైపు మహిళా వైద్య సిబ్బంది సమస్యలు పట్టని యంత్రాంగం

# పర్మిట్‌రూం @ పల్లెదవాఖాన



ఆస్పత్రి ప్రాంగణంలో మద్యం సేవిస్తున్న పలువురు

నవతెలంగాణ-భిక్కనూర్

వివరాల్లోకి వెళ్తే.. కామారెడ్డి జిల్లా భిక్కనూర్ మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో 44వ జాతీయ రహదారి పక్కన వెంచర్‌లో గ్రామస్తుల కోసం రాజంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్లె దావఖానను నిర్మించారు. నిర్మించిన నాటి నుండి నేటి వరకు సమీపంలో నివసిస్తున్న ఒక ఇంటిలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న కారణంగా గ్రామంలోని మందు బాబులే కాకుండా సమీప గ్రామాలలోని మందుబాబులు పగలు రాత్రి అని తేడా లేకుండా బెల్ట్ షాపులో మద్యం తీసుకొని పల్లె దావఖాన ప్రాంగణంలో మద్యం సేవిస్తూ ప్రాంగణాన్ని అస్తవ్యస్తంగా చేయడమే కాకుండా పర్మిట్ రూమ్‌గా ప్రాంగణంగా వాడుకుంటున్నారు.

ఈ విషయమై 'మందు బాబులకు అడ్డాగా పల్లె దవఖాన' అనే శీర్షికతో నవతెలంగాణ కథనం ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులలో చలనం లేకపోవడం గమనార్హం. ఇన్ని రోజుల వరకు వారి సమాచారం లేకపోవడంతో చర్యలు తీసుకోలేదని స్థానికులు భావించగా.. ప్రస్తుతం వారి దృష్టిలో ఉన్నా.. చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. దీంతో వైద్యులు, ఆస్పత్రికి వచ్చే రోగుల కంటే మందు బాబులే ముఖ్యం అన్న వైఖరి అవలంభిస్తు న్నట్టు స్థానికులు ఆరోపిస్తు న్నారు. బెల్ట్ షాపులను మూసివే యాల్సి ఉన్నా ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోక పోవడం, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోని మహిళలకు రక్షణ కల్పించాల్సిన పోలీస్ శాఖ ఎలాంటి చేతలకు పాల్పడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. చర్యలు తీసుకుంటాము అని అంటూనే ఎలాంటి రక్షణ కల్పించకపోవడం ఏంటని మహిళలు, గ్రామస్తులు, వైద్య సిబ్బంది ప్రశ్నిస్తున్నారు.

మహిళా దినోత్సవం సాక్షిగానైనా ఇప్పటికైనా ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులు స్పందించి బెల్ట్ షాపులపై శాఖాపరమైన చర్యలు తీసుకొని, మందు బాబులకు అడ్డాగా మార్చిన మందుబాబులపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకొని ఇబ్బందులు పడుతున్న వైద్య సిబ్బందికి రక్షణ కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.







ఆస్పత్రి ఆవరణలో మద్యం సీసాలు →

# అవిశ్రాంత శ్రామికులు

- ఒక వైపు మహిళా దినోత్సవ వేడుకలు.. మరోవైపు చీపుర్లు పట్టి పరిశుభ్రతా పనిలో మహిళా కార్మికులు



రోడ్లు ఊడుస్తున్న మహిళా కార్మికులు

నవతెలంగాణ-ఆర్మూర్

ఒక వైపు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించుకుంటుంటే.. ఆర్మూర్‌లో మాత్రం మహిళా శ్రామికులు అవిశ్రాంతంగా పని చేస్తూ కనిపించారు. తమ రెక్కల కష్టంతో పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దుతున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలను గౌరవిస్తూ ఒక వైపు సన్మాన కార్యక్రమాలు చేపట్టారు. సెలవు దినంగా ప్రకటించారు. కానీ మున్సిపల్ కార్మికులకు మాత్రం ఎలాంటి సెలవు, చేస్తున్న పనికి గుర్తింపు నోచుకోకపోవడం గమనార్హం.

## అదనపు రేషన్ బియ్యం కోసం కత్తిపోట్లు

- కత్తితో దాడి చేయడంతో ముగ్గురికి గాయాలు

నవతెలంగాణ-మాక్లూర్





కత్తిపోట్ల దాడిలో గాయపడ్డ వ్యక్తులు

రేషన్ షాప్ నుంచి అదనపు బియ్యం కోసం చోటుచేసుకున్న గొడవ కత్తిపోట్లకు దారి తీసింది. ముగ్గురుపై కత్తితో దాడి చేయడంతో వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన మాక్లూర్ మండలం అమ్రద్ తండా లో శనివారం చోటు చేసు కుంది. స్థానికుల వివరాల ప్రకారం తండాలోని జ్యోతిరామ్ అనే వ్యక్తి భార్య గ్రామంలో రేషన్ డీలర్. అయితే తమకు అదనపు బియ్యం పోయడం లేదంటూ అన్నాదమ్ముళ్లు విక్రమ్, పీర్ సింగ్ డీలర్‌తో గొడవపడ్డారు. అక్కడే ఉన్న జ్యోతిరామ్‌తో పాటు ఆయన సోదరులు శ్రీనివాస్, రాజునాయక్ అడ్డుకోగా.. ఆగ్రహంతో ఇంట్లోకి వెళ్లి కత్తి తీసకువచ్చిన విక్రమ్, పీర్ సింగ్‌లు ముగ్గురు సోదరులపై దాడి చేశారు. ఈ ఘటనలో తీవ్రగాయాల పాలైన జ్యోతిరామ్‌తో పాటు ఆయన సోదరులు శ్రీనివాస్, రాజునాయక్‌కు చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

## ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు అందజేత





ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రం, మెమోంటో అందజేత

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో స్థానిక శ్రీ సాందీపని జూనియర్ కళాశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి ప్రతిభ పరీక్ష విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను శనివారం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మదం అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల నుండి మొదటి స్థానం ఎస్ అంచిత (ఎస్పిఆర్ హై స్కూల్) , రెండవ స్థానం ఏ శ్రీ కృప (ఎస్ పి ఆర్ హై స్కూల్), మూడో స్థానంలో ఎం నవతేజ్ (జీవధాన్ హై స్కూల్), ,ఆహీల్ గోరి (మాస్టర్ మైండ్స్ హై స్కూల్), నాలుగో స్థానంలో జి యుక్తా రెడ్డి (శాంతినికేతన్ హై స్కూల్) ,బి ఋషికేష్ (చైతన్య విద్యానికేతన్ హై స్కూల్ బిక్నూర్), కె శ్రీ విభవ సంస్కృతి (అక్షర హై స్కూల్) . ఐదవ స్థానంలో కౌశిక్ యాదవ్ (చైతన్య విద్యానికేతన్ బిక్నూర్), కే అద్వైత (గౌతమ్ మోడల్ స్కూల్) ,పీ ప్రణవి (వివేకానంద బీ టాపర్స్ ) నిలిచినట్టు తెలిపారు.

అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల నుంచి కే శృతి జెడ్ పి హెచ్ ఎస్ టేక్రియాల్ మొదటి స్థానం, కే స్పందన జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ రెండవ స్థానం, జి సుస్మిత జడ్పిహెచ్ఎస్ టేక్రియాల్ మూడవ స్థానం, ఎం శ్రావణి జెడ్పిహెచ్ఎస్ దేవనపల్లి నాలుగో స్థానం, సిహెచ్ గణేష్ జెడ్ పి హెచ్ ఎస్ హెచ్ఎంఆర్ ఐదవ స్థానం లలో నిలిచారు.

ఈ కార్యక్రమంలో బహుమతులు ప్రదానం చేయడానికి ముఖ్య అతిథులుగా సౌత్ క్యాంపస్ ప్రొఫెసర్ అంజయ్య, సాందీపని విద్యాసంస్థల డైరెక్టర్ బాలాజీ రావు, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు నరసింహారావు, డాక్టర్ వేద ప్రకాష్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ రమేష్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రేణుక హాజరైయ్యారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్ ,నాయకులు రాహుల్, నితిన్, మణికంఠ, శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సిగ్నల్ అందక తిప్పలు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ సిగ్నల్ అందక వినియోగదారులు శనివారం ఇబ్బందులు పడ్డారు. సిగ్నల్ లేకపోవడంతో ఫోన్‌లు రాక, నెట్ రాక తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్‌కు ఇబ్బందులు లేకుండా చేయాలని వినియోగదారులు కోరుతున్నారు

# పోరాటస్ఫూర్తితో శ్రామిక మహిళా హక్కుల కోసం ఉద్యమిద్దాం

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ
- జగిత్యాలలో ఆశా వర్కర్‌పై లైంగికదాడి చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్





శ్రామిక మహిళలతో సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోరాటస్ఫూర్తితో శ్రామిక మహిళా హక్కుల కోసం ఉద్యమిద్దామని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పద్మ శ్రీ అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం శ్రామిక మహిళల ప్రదర్శన చేపట్టారు. నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం నుండి సిఐటియు కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సదస్సులో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పద్మ శ్రీ మాట్లాడుతూ.. తమపై జరుగుతున్న దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా పని గంటల తగ్గింపునకు, పని పరిస్థితుల మెరుగుకై, వేతనాల పెంపుకై, ఓటు హక్కుకై సుదీర్ఘ పోరాటల ఫలితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడిందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి 115 ఏండ్ల చరిత్ర ఉందని, అంతకన్నా ఎక్కువ చరిత్ర ప్రపంచ వ్యాప్తంగా మహిళల పోరాటాలకు ఉందన్నారు. తరతరాల నుండి మన సమాజంలో ఆర్థిక అసమానతలు తీవ్రస్థాయిలో వేళ్ళూనుకొని ఉండటం మూలాన మహిళలు అవమానాలకు, హింసకు, దాడులకు గురౌతూనే ఉన్నారన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల లో ఎంతో పురోగతిని సాధించామని అభివృద్ధి వైపుకు దూసుకుపోతున్నామని మన పాలకులు చెప్పుకుంటున్నప్పటికీ ఆడ పిల్లలపై, మహిళలపై లైంగికదాడులు, హింసాత్మక దాడులు, ప్రేమోన్మాద హత్యలు పెరుగుతున్నాయని చెప్పారు. వీటికి వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. జగిత్యాలలో ఆశా వర్కర్ పై లైంగికదాడి చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లాలో దళిత ఆశా కార్యకర్త మీద ఫిబ్రవరి 27వ తేదీన శివరాత్రి పండుగ డ్యూటీ చేసి ఇంటికి తిరిగి వెలుతున్న సందర్భంలో దాడి చేరిగిందని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. నిందితున్ని వెంటనే ఎస్సీ ఎస్టీ చట్టంలోని సెక్షన్స్ ప్రకారం కఠినంగా శిక్షించాలని, బాధిత ఆశా వర్కర్‌ను ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, జిల్లా కోశాధికారి స్వర్ణ, ఆశ యూనియన్ జిల్లా నాయకులు రేణుక, సుకన్య, రేణుక, స్వప్న, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు విజయ, అంగన్వాడి యూనియన్ నాయకులు సునీత, సందీప్, సుమలత, గిరిజ, ఇంద్ర, భూలక్ష్మి, శోభ, సిహెచ్ నర్స్, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప డాక్టర్‌గా ఎదిగి పేద ప్రజలకు సేవలందించాలి

- ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు
- పేదింటి బిడ్డ ఉన్నత చదువులకు ఆర్థిక సాయం



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-మద్నూర్

గొప్ప డాక్టర్‌గా ఎదగండి పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. డోంగ్లీ మండలం ధోతి గ్రామానికి చెందిన గైక్వాడ్ రాములు కుమారుడు గైక్వాడ్ ప్రీతం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. పేద కుటుంబం కావడంతో మొదటి సంవత్సరం చదువుకు కావాల్సిన ఖర్చుల కోసం ఇబ్బంది పడుతున్న సందర్భంలో శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చి ఎమ్మెల్యేను కలిసి పరిస్థితి వివరించారు. ప్రతిభ గల విద్యార్థుల కు ఉన్నత చదువులు చదువుకోవడానికి ఆర్థిక ఇబ్బం దులు ఎదురవ్వకూడదని వెంటనే వారికి ఆర్థిక సహా యం అందించారు. బాగా చదువుకొని గొప్ప డాక్టర్ గా పేరు సంపాదించి పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని ప్రీతంకు ఎమ్మెల్యే సూచించారు.

**మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**

మహిళ సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ.. మహిళల భద్రతకు ప్రధాన్యతనిస్తూ.. సంపూర్ణ మహిళా సాధికారతే లక్ష్యంగా. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పంతో ప్రజా ప్రభుత్వ పాలన సాగుతున్న తరుణంలో ప్రతీ మహిళ సామాజిక, ఆర్థిక, రాజకీయ పురోగతి, సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## డ్రగ్స్ రవాణా చేస్తున్న వ్యక్తుల అరెస్టు



నవతెలంగాణ-కామారెడ్డి

నిషేధిత డ్రగ్స్(అల్ప్రాజోలం) 250 గ్రాములను అక్రమంగా తీసుకెళ్తున్న వ్యక్తులను శనివారం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అల్ప్రాజోలం తరలిస్తున్నట్లుగా సమాచారం రావడంతో ఎక్సైజ్ పోలీసులు దాడి చేసి కామారెడ్డికి చెందిన మధుసూదన్ చారి, తాండూరు మండలం అక్కపల్లి గ్రామానికి చెందిన భూమా విఠల్ గౌడ్, గుండారం వెంకగౌడ్‌ను అదుపులోకి తీసుకున్నారు. వీరు ముగ్గురు సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామానికి చెందిన సురేశ్ గౌడ్ వద్ద వీటిని కొనుగోలు చేశారనీ, ప్రస్తుతం సురేశ్‌గౌడ్ పరారీలో ఉన్నాడు. ముగ్గురితో పాటు విక్రయదారుడు సురేశ్ గౌడ్‌పై కేసు నమోదు చేశామని, ఓ బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ స్వప్న, ఎస్సైలు రాంకుమార్, విక్రమ్ కుమార్, సిబ్బంది హమీద్, విష్ణు, అవినాష్, శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్ర సంఘం మండల కమిటీ ఎన్నిక



ఎన్నికైన గంగపుత్ర సంఘం మండల కమిటీ

**నవతెలంగాణ-ఏర్గట్ల**

గంగపుత్ర సంఘం మండల నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు పల్లికొండ నర్సయ్య ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా గంగపుత్ర సంఘం మండలాధ్యక్షులుగా శివరాత్రి ఊశన్న, ఉపాధ్యక్షులుగా ఎల్ల అశోక్, కార్యదర్శులుగా తోకల నవీన్, తోపారం రాంచందర్, డైరెక్టర్లుగా ఆల్గోట్ గణేష్, టి.అశోక్, శ్రీనివాస్, టి.శంకర్, నర్సయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం పెద్దలు ఉట్నూర్ బాలయ్య తోకల సాయిలు, సురకర్తల పెద్దన్న, ఆల్గోట్ రాంచందర్ పాల్గొన్నారు.

## అదిరింది 'అడవి మల్లె' వృక్షం

**నవతెలంగాణ-ముప్కాల్**

మండలంలోని వేంపల్లి గ్రామంలోని చెరువు కట్టపై అడవి మల్లె వృక్షం ఆకట్టుకుంటోంది. గత రెండు రోజుల క్రితం ముందు వరకు ఈ చెట్లు రాలిన ఆకులతో.. మోడువారింది. ప్రస్తుతం విరిగబూసిన పూలతో కనువిందు చేస్తోంది. గడిచిన రెండు, మూడు రోజుల ఉష్ణోగ్రత మార్పుతో ఒక్కసారిగా చెట్టుకు పూలమొగ్గలు పూయడంతో ఈ చెట్టును చూసిన చూపరులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి చెట్లు అటవీ ప్రాంతాల్లో అరుదుగా కనిపిస్తాయని, ఈ చెట్టును 'అడవి మల్లె'గా పిలుస్తారని తెలిపారు.



# ట్రాన్స్‌పోర్టులో చోరీ

- నలుగురు పాత నేరస్తుల అరెస్ట్
- రూ.10 లక్షల 17వేల నగదు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి
- 48 గంటల్లో దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

పలు చోరీ కేసులలో జైలుకు వెళ్లొచ్చిన వారిలో పరివర్తన రాలేదు. నలుగురితో ఏర్పడిన దొంగల ముఠా ట్రాన్స్‌పోర్ట్‌లో చోరీకి పాల్పడిన 48 గంటల్లోనే పోలీసులకు చిక్కారు. ఈ ముఠా చోరీ చేసిన సొత్తులో పదివేల రూపాయలు జల్సాలకు ఖర్చు చేసుకోగా, మిగిలిన 10 లక్షల 17 వేల రూపాయలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాగారం ప్రాంతానికి చెందిన శేక్ సాదక్, సురేకర్ ప్రకాష్, సయ్యద్ షాదుల్లా, సాయినాథ్ విఠల్‌రావు ఒక ముఠాగా ఏర్పడి పలు చోరీలకు పాల్పడ్డారు. ఈ ముఠా గతంలో చోరీలకు పాల్పడి జైలుకు వెళ్లి ఇటీవలే జైలు నుంచి విడుదలయ్యారు. ఈ నలుగురి ముఠా ఈనెల 5వ తేదీన అర్ధరాత్రి సమయంలో ఆటోలో నాందేవ్‌వాడలోని సాయిబాలాజీ ట్రాన్స్‌పోర్ట్‌లో చొరబడి కౌంటర్‌లో దాచిన పదిలక్షల 27,250 రూపాయలను దోచుకుని పారిపోయారు. ట్రాన్స్‌పోర్టు యజమాని నరేందర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సిసిఎస్ పోలీసులతోపాటు, టౌన్ సిఐ, త్రీ టౌన్ ఎస్సై హరిబాబు నేతృత్వంలో దొంగతనం కేసును సవాల్‌గా తీసుకొని ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలను ముమ్మరం చేశామన్నారు. దర్యాప్తులో భాగంగా శనివారం ఉదయం బైపాస్ రోడ్‌లో వాహనాలు తనిఖీ చేస్తుండగా, అనుమానంగా సంచరిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని విచారించారు. ఈ విచారణలో ట్రాన్స్‌పోర్టులో చోరీకి పాల్పడినట్టు అంగీకరించారని ఏసీపీ తెలిపారు. వారి నుంచి రూ.10 లక్షల 17 వేల 250 నగదు, చోరీకి ఉపయోగించిన ఆటోను స్వాధీనం చేసుకొని కోర్టుకు తరలించారు. వరుస చోరీలకు పాల్పడుతున్న ఈ దొంగల ముఠా పై పీడీ యాక్ట్ కేసు నమోదు కోసం ఉన్నతాధికారులకు సిఫార్సు చేయడం జరుగుతుందన్నారు. భారీ చోరీ కేసును 48గంటల్లో చాకచక్యంగా ఛేదించిన పోలీస్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు. ఈ విలేకరుల సమావేశంలో సీ సీ ఎస్ సి ఐ సురేష్, టౌన్ సిఐ శ్రీనివాస్ రాజ్, త్రీ టౌన్ ఎస్ఐ హరిబాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి

## బాలసదన్‌లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



జగన్మోహన్‌గౌడ్‌ను సన్మానిస్తున్న పలువురు

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్‌గౌడ్ జన్మదినం సందర్భంగా నగరంలోని బాల సదన్‌లోని బాలికల మధ్యన జన్మదిన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన లీగల్ హెడ్ చీఫ్ రాజ్ కుమార్ సుబేదార్ మాట్లాడుతూ.. సౌమ్యుడు, మృదుస్వభావి అయిన జగన్ అందర్నీ కలుపుకొంటూ న్యాయవాద అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం బార్ అసోసియేషన్‌లో న్యాయవాదులు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగన్మోహన్‌గౌడ్, వసంతరావు, విగ్నేష్, లక్ష్మణ్, పిల్లి శ్రీకాంత్, సుజిత్, నాగ సురేష్, ప్రకాష్, యనిఎస్ ఖాన్, గోవర్ధన్, జైపాల్, అయ్యూబ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఎంప్లాయిస్ అన్నదానం, పండ్లు పంపిణీ

- మహిళా దినోత్సవం సందర్భంగా



అన్నదానం నిర్వహిస్తున్న బ్యాంక్ ఎంప్లాయిస్

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అనుబంధ సంస్థ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ బ్యాంక్ ఉద్యోగస్తుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పేద ప్రజలకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా సెక్రెటరీ సిహెచ్.మనోజ్‌సింగ్, సీనియర్ నాయకులు బోసు బాబు, ఏఐబిఈఏ నాయకులు నవీన్, జలజ, రేఖ, వెంకటేష్, అన్వేష్, ఉదయ్, వంశీ, నిషికంత్, సాయన్న శంకరయ్య, సురేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కార్మికులకు చీరలు పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న డ్వాక్రా మహిళా సంఘం సభ్యులు

**నవతెలంగాణ-వర్ని**

మండలంలోని ఎస్ఎన్‌పురం గ్రామ పంచాయతీలో మహిళా కార్మికులకు డ్వాక్రా మహిళా సంఘం సభ్యులు ఉచిత చీరలను పంపిణీ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీలో సఫాయి పనిచేసే తోటి మహిళలకు శాలువాలతో సన్మానించారు. మహిళను మహిళలే సమానత్వంగా చూసినప్పుడే మహిళలకు గౌరవం దక్కుతుందని అన్నారు. సమాజంలో మగవారి కంటే పై మెట్టులో ఉంటారని మహిళా సంఘం సభ్యులు తెలిపారు.

**హుమ్నాపూర్‌లో మహిళా దినోత్సవం..**

మండలంలోని హుమ్నాపూర్ గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో మహిళ దినోత్సవంలో ఎంపీవో మారుతీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేశ్వర్, మాజీ సర్పంచ్ నెమని నాగమణి, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకుల శ్రీశైలం కుటుంబానికి పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న అర్బన్ మాజీ ఎమ్మెల్యే

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకుల శ్రీశైలం పెద్ద కుమారుడు ఇటీవలే యాక్సిడెంట్‌లో మరణించడంతో నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల వారిని శనివారం పరామర్శించారు. వారిని ఓదార్చి అండగా ఉంటానని భరోసా కల్పించారు.

# ఉచిత ఆర్థోపెడిక్ మెడికల్ క్యాంపు

**నవతెలంగాణ-రెంజల్**

నగరంలోని ఇండస్ సూపర్ స్పెషాలిటీ ఉచిత ఆర్థోపెడిక్ మెడికల్ క్యాంపులో మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జరీ డాక్టర్ తన్నీరు ప్రసాద్ రావు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉచిత క్యాంపులో సుమారు 100 మందికి పరీక్షలు నిర్వహించి.. వారికి మందిరం అందజేశారు. కీళ్ల నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పి కలవారు చాలామంది ఈ ఉచిత క్యాంప్‌లో వారికి పరీక్షలు చేసి అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేదలకు ఉచిత సేవలను అందించాలన్న తలంపుతో ఈ క్యాంపును నిర్వహించామని ఆయన తెలిపారు. క్యాంపునకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

**ఆర్థో పెడిక్ సర్జన్‌కు ఎమ్మార్పీఎస్ నాయకుల సన్మానం..**

జిల్లాలోని మారుమూల మహారాష్ట్ర సరిహద్దులో రెంజల్ మండల కేంద్రంలో ఉచిత ఆర్థోపెడిక్ క్యాంపు నిర్వహించి నిరుపేదలకు తన సేవలను అందించినందుకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ తన్నీరు ప్రసాద్ రావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీగారి భూమయ్య మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలు వ్యవసాయ పనులను చేసుకుని జీవించే వారికి డబ్బులను వెచ్చించే స్తోమత లేని ఎందరికో ఈ సేవలు అందడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బండారి పోశెట్టి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కిన్నెర మోహన్, శ్రీకాంత్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.




వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

## లెదర్‌పార్క్, లక్కంపల్లి సెజ్ స్థలాలను పరిశీలించాలి

- ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న మైలారం బాలు

**నవతెలంగాణ-ఆర్మూర్**

పట్టణంలోని లెదర్‌పార్క్, లక్కంపల్లి సెజ్ స్థలాలను పరిశీలించాలని ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డికి వినతిపత్రాన్ని శనివారం అందజేసినట్టు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మైలారం బాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక యువకులకు ఆర్థిక అభివృద్ధి, పరిశ్రమల ఏర్పాటు చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వాలకు సంబంధించిన పథకాల ద్వారా పట్టణంలో ఉన్న తోలు పరిశ్రమను, లక్కంపల్లి సేజ్‌లో స్థానిక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణం పేదలు, వికలాంగులకు అవకాశాలు కల్పించాలని అలాగే సబ్సిడీ రుణాలను అందించడానికి చొరవ చూపాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ ఉమ్మడి సహకారంతో స్థానిక యువకులకు ఆర్థిక భారం లేకుండా పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి కృషిచేయాలని కోరారు.

## జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో అన్నదానం

**నవతెలంగాణ-ఆర్మూర్**

పట్టణంలోని జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. అన్నదానానికి దాతలు ముందుకురావాలని చైర్మన్ రేగుల సత్యనారాయణ, డైరెక్టర్ దొండి రమణ నారాయణరెడ్డిలు తెలిపారు.

### మహనీయుల వీర గాథలతో స్ఫూర్తి పొంది

# నవభారత నిర్మాణం చేపట్టాలి

- ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ కమ్యూనికేషన్ విభాగం సహ ఆచార్యుడు డాక్టర్ కే రాజారామ్

**నవతెలంగాణ-డిచ్‌పల్లి**

మహనీయుల వీర గాథలతో స్ఫూర్తి పొంది నవభారత నిర్మాణం చేయాలని ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ కమ్యూనికేషన్ విభాగం సహ ఆచార్యుడు డాక్టర్ కే రాజారామ్ పిలుపునిచ్చారు. అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంగ్ (ఏబీఆర్ఎస్ఎం) ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ యూనివర్సిటీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాణీ అహల్యాబాయ్ హెూల్కర్ 300వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఏబీఆర్ఎస్ఎం తెలంగాణ శాఖ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలలో భాగంగా టియు ఏబీవీపీ విభాగం ఆధ్వర్యంలో రాణి అహల్యాభాయ్ హెూల్కర్ 300వ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా పాల్గొన్న ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ కమ్యూనికేషన్ విభాగం సహ ఆచార్యుడు డాక్టర్ కే రాజారామ్ పాల్గొని మాట్లాడుతూ.. తమ వ్యక్తిగత జీవితంలో ఎన్నో విషాదాలు ఉన్నప్పటికీ వాటిని అధిగమించి మూడు దశాబ్దాల పాటు మాల్వా రాజ్యం మహారాణిగా అహల్యా బాయి పరిపాలన కొనసాగించారని ఆయన తెలిపారు. యుద్ధరంగంలో ఆమె చూపిన తెగువ, పాలన సంస్కరణలు తెచ్చిన విధానం, సామాజిక సమరస్యత కోసం చేసిన కృషి, కాశీ విశ్వనాథ్, సోమనాథ్ ఆలయాల పునరుద్ధరణలో తను పోషించిన పాత్రను ఈ సందర్భంగా డాక్టర్ రాజారామ్ గుర్తుచేశారు. రాణి లక్ష్మిబాయ్, రుద్రమదేవి, చాకలి ఐలమ్మ లాంటి వారి స్ఫూర్తితో దేశ రక్షణ కోసం పాటుపడాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ఆయన వివరించారు. తెలంగాణ యూనివర్సిటీ పూర్వ విద్యార్థి డాక్టర్ దస్తగిరి మాట్లాడుతూ.. అహల్యా బాయి జీవిత చరిత్రను సవివరంగా విద్యార్థులకు తెలియజేశారు. స్వయంగా యుద్ధంలో పాల్గొన్న అంశాలను, దేశ అభివృద్ధికి అనేక రంగాలలో చేసిన కృషిని వివరించారు. యువత హెూల్కర్ రాణి జీవిత గాథ స్ఫూర్తితో ప్రేరణ పొంది గొప్ప పనులు చేయడానికి పూనుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ యూనివర్సిటీ సహాచార్యులు డాక్టర్ వాసం చంద్రశేఖర్ మరో అతిథిగా పాల్గొని రాణి అహల్యా భాయ్ హెూల్కర్‌కు నివాళులు అర్పించారు.



అహల్యాబాయ్ హోల్కర్ జయంతిలో పాల్గొన్న పలువురు

## విజ్ఞాన విహారయాత్రలో తొర్లికొండ విద్యార్థులు



విహారయాత్రలో తొర్లికొండ విద్యార్థులు

**నవతెలంగాణ-జక్రాన్‌పల్లి**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ విద్యార్థులు ఎడ్యుకేషనల్ టూర్‌లో భాగంగా బాసర సరస్వతి అమ్మవారి దేవాలయం, రాజీవ్‌గాంధీ టెక్నాలజీ యూనివర్సిటీ బాసర ఐఐటి, కదిలి పాపేశ్వరాలయం, కాల్వ నరసింహస్వామి దేవాలయం, నిర్మల్ కొయ్య బొమ్మల పరిశ్రమ, పోచంపాడ్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం, డ్యాంలను శనివారం సందర్శించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి మూడేళ్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న సందర్భంగా బాసరను సందర్శించారు. అలాగే పోచంపాడు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించి విద్యుత్ ఏ విధంగా తయారవుతుందో విద్యార్థులు ప్రయోగాత్మకంగా పరిశీలించినట్లు తెలిపారు. ఎడ్యుకేషన్ టూర్ అనేది విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ ఎడ్యుకేషనల్ టూర్‌లో 50 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు గంగాధర్, డాక్టర్ నరసింహారావు, సునీత, మాలతి, మర్కంటి గంగా మోహన్ పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియకు శ్రీకారం

- గోడ పత్రికను ఆవిష్కరించిన కళాశాల యాజమాన్యం
- న్యాక్ హెూదాలో తెలంగాణ యూనివర్సిటీలోనే నంబర్-1
- ప్రిన్సిపాల్ డాక్టర్ సైదా జైనబ్

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**

నిజామాబాద్ గిరిజన సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాల అడ్మిషన్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు, కళాశాల సిబ్బంది కలిసి అడ్మిషన్ల ప్రచార కార్యక్రమానికి సిద్ధమయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సైదా జైనబ్ ఆధ్వర్యంలో అడ్మిషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల ద్వారా అందిస్తున్న సదుపాయాల గురించి అవగాహన కల్పిస్తూ కొత్త అడ్మిషన్లను ప్రారంభించామని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ యూనివర్సిటీలోనే తమ గురుకులం న్యాక్‌లో బీ ప్లస్ ప్లస్ హెూదా దక్కించుకుని నంబర్-1గా నిలిచిందన్నారు. లైఫ్ సైన్సెస్, ఫిజిక్స్, బీబీఏ విభాగాల్లో అడ్మిషన్లు చేపడుతున్నామన్నారు. గిరిజన మహిళలకు సంబంధించిన ఈ కళాశాలలో పరిమిత సంఖ్యలో ఇతర కులాలకు అవకాశం ఉంటుందన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులన్నారు. పరిమిత సంఖ్యలో మాత్రమే ఖాళీలు ఉన్నందున విద్యార్థినులు త్వరగా దరఖాస్తులు సమర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రమ్య, దీపిక, హీనా, శ్రావణి, భార్గవి, సుధా సింధు, నవిత, ప్రియాంక, అక్షిత, జ్యోతిర్మయి, సుమాంజలి తదితరులు పాల్గొన్నారు.




గోడప్రతులను ఆవిష్కరిస్తున్న పలువురు

## ఐఎంఏ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం


హెల్త్ క్యాంప్‌నకు హాజరైన వైద్యులు

నవతెలంగాణ-భిక్కనూర్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కామారెడ్డి ఆధ్వర్యంలో భిక్కనూరు మండలం జంగంపల్లి వద్దగల కస్తూర్బా బాలికల రెసిడెన్షియల్ ( కేజీబీవీ ) పాఠశాలలో శనివారం ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ రాధా, జిల్లా కార్యదర్శి అరవింద్ కుమార్ గౌడ్, డాక్టర్ కృప, డాక్టర్ శ్రీనివాస్ వైద్యక శిబిరంలో పాల్గొని మాట్లాడారు. మంచి విలువలను పెంపొందించుకోవాలని, భవిష్యత్తులో విజయం సాధించాలనే విశ్వాసాన్ని కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్ హరిప్రియ, ఇంచార్జ్ హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలింపు


ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్న ఫారెస్ట్ అధికారులు

నవతెలంగాణ-రామారెడ్డి

అడవి నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను ఫారెస్టు అధికారులు శనివారం పట్టుకున్నారు. ఎఫ్ఆర్ఓ దివ్య తెలిపిన వివరాల ప్రకారం.. రెడ్డిపేటకు చెందిన కొయ్యల సంతోష్, కొయ్యల లింబాద్రి, ఇసన్నపల్లికి చెందిన లింగాపురం నితిన్, మద్దికుంటకు చెందిన తోట లింగంకు చెందిన ట్రాక్టర్లలో అడవి నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా ఫారెస్ట్ సిబ్బంది పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్టు ఎఫ్ఆర్ఓ తెలిపారు. అక్రమంగా అడవి నుంచి ఇసుక, కలప తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అడవి సంపదను కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందని సూచించారు. పట్టుకున్న వారిలో ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# 'ఆమె' లేనిదే అవనిలేదు


గాంధారి: మహిళ పోలీసులను సన్మానంచిన పోలీస్ స్టేషన్ సిబ్బంది


కామారెడ్డిలో...


నసురుల్లాబాద్‌లో...

- జిల్లా వ్యాప్తంగా ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు
- మహిళలకు సన్మాన కార్యక్రమాలు

నవతెలంగాణ-విలేకరులబృందం

'మహిళా.. కుటుంబం కోసం తన శక్తినంతదారపోసి కుటుంబీకుల ఆనందమే తన ఆనందంగా భావిస్తుంటుంది. ఒక వైపు ఇంటిపని వంట పని చేస్తూనే మరో వైపు కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచేందుకు పురుషులతో సమానంగా వివిధ ఉద్యోగాలు, వ్యాపారాలు నిర్వహిస్తూ చేదోడుగా ఉంటుంది. ఆమె లేని సమాజం ఊహించడం కూడా కష్టమే. మహిళల శ్రమ వెల్లకట్టలేనిదని' పలువురు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శనివారం వేడుకలు నిర్వహించారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న పలువురు మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా మహిళలు చేస్తున్న కృషిని కొనియాడారు.

**గాంధారి :** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో మహిళా పోలీసులను ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు మహిళా పోలీసులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వారికి మెమొంటో అందజేశారు. కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించుకున్నారు.

గాంధారి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బిసా గణేష్ ఆధ్వర్యంలో మహిళా అధికారులను మహిళా మాజీ ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**ఎల్లారెడ్డి (లింగంపేట్) :** ఎల్లారెడ్డి మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా ఆధ్వర్యంలో మహిళలను సన్మానించారు.

**దివ్యాంగురాలికి సన్మానం..**

**కామారెడ్డి :** విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దివ్యాంగురాలైన అంజమ్మకు సన్మానం చేశారు. ఈసందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు చిప్ప దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అంజమ్మ రోజు కూరగాయల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తు వికలాంగుల అందరికీ స్ఫూర్తిని కలిగిస్తున్నారన్నారు. ఈనాటి ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి ద్వారా కోటి మంది మహిళలకు ఉపాధి కల్పనలో భాగంగా 5 శాతం మహిళా దివ్యాంగులు 5 లక్షల మందికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళా దివ్యాంగుల కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కమిటీ చైర్మన్ పంగ ఈశ్వర్, వైస్ చైర్మన్ నితీష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గాడి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకేటి సుదర్శన్ రావు ఆయన సతీమణి యమునాబాయితో కలిసి మహిళ ఉద్యోగులను సన్మానించారు. ఇస్రోజీవాడి గ్రామంలో విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి దుబ్బాక కల్పన, వ్యవసాయ అధికారి నాంపల్లి దేవేంద్ర, ఉపాధ్యాయురాలు వేద రజని, బైరం రజిత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు బండి కృపారాణి, మాదాని భాగ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు బోకేటి రోహిణి, కొత్త యశోద, మహిళా సంఘం కార్యదర్శి లు దుబ్బాక సవిత, ఎండి సమీరా, డ్వాక్రా సంఘాల సీఏ గైన భాగ్య, ఆశా వర్కర్లు సిద్ధం సావిత్రి, కొత్త కల్పన తదితరులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

**రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో...**

రోటరీ క్లబ్ కామారెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్థానిక వైష్ణవి బజాజ్ షోరూంలో ఐదుగురి మహిళా సిబ్బంది అయినా శ్వేత, భాగ్యలక్ష్మి, సప్న ,రాణి ,మౌనిక లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు పి. రాజనర్సింహరెడ్డి మాట్లాడుతూ ఈ సృష్టికి మూలం స్త్రీ అని, మహిళలు కుటుంబ బాధ్యతలతో పాటు సామాజిక, రాజకీయ, వివిధ హెూదాలను పనిచేయడం అని రంగాల్లో పురుషులకు సమానంగా విధులను నిర్వర్తిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ఎలెక్ట్ డాక్టర్, ఏం.జైపాల్ రెడ్డి, పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్స్ ఏం.శ్రీశైలం, ఎ.బాలకిషన్, వై. శంకర్, టి.సుధాకర్ రావు, ఏస్.సంతోష్ కుమార్, పాల్గొన్నారు.


మద్నూర్

**మహిళా కానిస్టేబుల్స్‌కు సన్మానం**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దేవునిపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందినీ శనివారం కామారెడ్డి రూరల్ సీఐ రామన్, దేవునిపల్లి ఎస్సై రాజులు సన్మానించారు. సన్మానించిన వారిలో ఉమెన్ పోలీస్ ఆఫీసర్స్ శిరీష, భార్గవి, స్నేహ ప్రియ, రాజేశ్వరి, మాధురి, చంద్ర కళ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో దేవునిపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అదే విధంగా కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న మహిళ పోలీస్ అధికారులకు, కామారెడ్డి ఏ.ఎస్.పి చైతన్య రెడ్డి, ఐపీఎస్ ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న మహిళ కానిస్టేబుల్ ఏఎస్పీ నీ షాలువ కప్పి సత్కరించారు.

**ఆర్‌కే, ఎస్ఆర్‌కే, వీఆర్‌కేలో మహిళా దినోత్సవం..**

ఆర్‌కే, ఎస్ఆర్‌కే, వీఆర్‌కే కళాశాలల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్‌కే గ్రూప్ కాలేజెస్ కరస్పాండెంట్ సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో అన్ని రంగాలలో మహిళలు ముందుంటున్నారని, ముఖ్యంగా ఉన్నత విద్యలో మహిళల పాత్ర ప్రముఖంగా ఉందని తెలియజేశారు. ఇలాగే విద్యార్థుల శ్రేయోభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కె గ్రూప్ సీఈఓ. డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి, ప్రిన్సిపల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, మహిళా అధ్యాపకులు విజయలక్ష్మి ,శ్రీవాణి,మమత, సుకన్య,సంపూర్ణ , విద్యార్థులు పాల్గొన్నారు.

**మహిళలకు శిక్షణ.. అభినందనీయం..**

పేద మహిళలను గుర్తించి వారికి చేతి కలలైన కుట్టుమిషన్, మగ్గం వర్క్ తదితర పనుల్లో సోనియా శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం అభినందనీయమని జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి ప్రమీల అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మహిళ ఎన్జీవోఎస్ లు వివిధ రంగా ల్లో చేస్తున్న కృషిని గుర్తించి ఆ మహిళలకు సన్మాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. సోనియా శంకర్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా పేద మహిళలకు కుట్టు మిషన్లు, మగ్గం వర్క్ నేర్పించడంతోపాటు చలికాలంలో రోడ్లపై నివసిస్తున్న వారికి దుప్పట్ల పంపిణీ, వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో 10 బై 10 సాధించిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తూ వారిని ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. అందులో భాగంగా శూన్య శంకర్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ సోనియా శంకర్‌ను మెమొంటోతో సత్కరించినట్టు తెలిపారు.

కామారెడ్డి కేంద్రంలోని బిఎల్టియు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బహు జన లెఫ్ట్ మహిళా సంఘం( బి ఎల్ ఏం ఏస్ ) కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సావిత్రమ్మ పూలే చిత్రపటానికి బహుజన లెఫ్ట్ మహిళా సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షు రాలు గంగమణి పూలమాలవేసి నివాళులర్పించరు.

**బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో...**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఏ అరుణా తార మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో మహిళలు అన్ని రంగాలలో పురుషులతో పాటు సమానంగా రాణిస్తున్నారని, వంట గది నుండి అంతరిక్షం వరకు ప్రతి పనిని మహిళలు సమర్ధవంతంగా నిర్వ హించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా ఉపాధ్యాయులను, మహిళా లాయర్‌లను, సామాజిక కార్యక ర్తలను, వైద్యురాలిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మొర్చా జిల్లా అధ్యక్షురాలు అనిత, ప్రధాన కార్యదర్శి హరిక, పట్టణ అధ్యక్షురాలు బలమని, సుశీల, హరిక, లక్ష్మి, యాదమ్మ, స్వప్న, రజిత , ధనలక్ష్మి, వర లక్ష్మి, పాల్గొన్నారు.

**మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి**

**దోమకొండ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, దోమకొండ మండల కేంద్రంలో ప్రభుత్వాసుపత్రిలో వైద్యురాలు, సిబ్బంది, పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్సై ప్రవంతి తోపాటు మహిళా కానిస్టేబుళ్లను మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనంతరెడ్డి నాయకుల ఆధ్వర్యంలో శాలువాతో శనివారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సీతారాం మధు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, మర్రి శేఖర్, అబ్రబోయిన రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

**లింగంపేట్ :** లింగంపేట మండలంలోని పోతాయ పల్లి కోమటిపల్లి గ్రామాలలో ఎంపీడీవో నరేష్ ఆధ్వర్యంలో మహిళా సదస్సులు ఏర్పాటు చేశారు. పురుషులతో పాటు స్త్రీలు అన్ని రంగాల్లో పోటీ పడి రాణిస్తున్నారని అన్నారు. మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో సమానత్వం చట్టాలపై అవగాహన కల్పించారు. జిల్లా స్థాయిలో అత్యుత్తమ అంగన్వాడిగా అవార్డు తీసుకున్న ప్రభావతిని పలువురుని పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ అశ్వక్ శాలువాలు కప్పి పూలదండ వేసి ఘనంగా సన్మానించారు.

**వివక్ష లేని సమాజాన్ని నిర్మిద్దాం...**

**నసురుల్లాబాద్ :** వివక్ష లేని సమాజాన్ని నిర్మించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ ఎంపీటీసీ ఫోరం కన్వీనర్ కంది మల్లేష్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నసురుల్లాబాద్ మండల కేంద్రంలో మండల పరిధి మహిళ అధికారిణిలకు, పోలీస్ సిబ్బందికి, అంగన్ వాడి సిబ్బందికి మహిళ దినోత్సవం సందర్భంగా సన్మానిస్తు, మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సబ్ ఇన్స్ పెక్టర్ లావణ్య కు ఐసిడిఎస్ సూపర్ వైజర్ వానికి ఉపాధి హామీ ఏపీ ఓ సౌజన్యకు అంగన్వాడీ సిబ్బందికి గ్రామస్థాయి ఇతర మహిళలకు ఘనంగా సన్మానించారు. అలాగే జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన క్రీడా పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను ప్రదానం చేశారు.

సమాజంలో మహిళలపై జరిగే అఘాయిత్యాలను పౌరులుగా ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని చెప్పారు. వ్యతిరేకించకపోతే నేరమవు తుందని చెప్పారు. సమాజంలో ఎంతో పురోగతి సాధించామని, అతివలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని ఇది చాలా సుభపరిణామమని చెప్పారు.

నసురుల్లాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ లావణ్య మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం షీటీమ్స్ ఏర్పాటు చేసిందన్నారు. ఏదైనా సమస్య ఉంటే తన నంబర్ కు ఫోన్ చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వాణి ఉపాధి హామీ ఏపీఓ సౌజన్య నాయకులు మైసగౌడ్ చుంచు సాయిలు సుంచు వెంకన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**మహిళా హక్కుల కోసం పోరాడుదాం**

**రామారెడ్డి :** సమాజంలో మహిళల హక్కుల కోసం పోరాడుదామని పలువురు మహిళలు అన్నారు. మండలంలోని ఆ యా గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడీ సిబ్బ ంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తో పాటు, ఐకెపి సిబ్బంది, మహిళా సంఘాల అధ్యక్షులకు గ్రామపంచాయతీ తరపున శాలువాలతో సన్మానించారు.

**తాడ్వాయి :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకటి వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు బలం భాయ్, మమత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుతారి సాయవ్వ, తదితరులకు సన్మానం చేశారు. బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ బి సురేఖ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గైని శివాజీ, కాంగ్రెస్ మండల సమన్వయ కమిటీ నాయకులు బండారి సంజీవ్, మహమ్మద్ షౌకత్ అలీ, అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మేకల రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మెట్టు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

**కూరగాయలతో మహిళా చిత్రం**

**మద్నూర్ :** ప్రతి రంగంలో మహిళల పాత్ర కీలకమైందని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కళాకారుడు బాస బాలకిషన్ కూరగాయలతో మహిళా చిత్రాన్ని తయారు చేస్తూ ప్రతి ఒక్కరి ద్వారా ఆ కళాకారుడు అభినందనలు పొందారు. ఈ కళాకారుడు మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో చిత్రకళ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. ఇతను ప్రతి విషయంలో అనేక మైన వాటితో చిత్రాలు తయారు చేయడం ఆయన తయారు చేసే చిత్రాల పట్ల ప్రతి ఒక్కరిని ఆకర్షిస్తూ అభినందనలు పొందుతున్నారు.

**మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలి: ఎస్సై**

మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఎస్సై విజయ్ కొండ తెలిపారు. శనివారం మద్నూర్ పోలీస్ స్టేషన్‌లో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళా పోలీస్ కానిస్టేబుల్ లను శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మహిళలు ప్రతి రంగంలో ఎదగటానికి ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**సదాశివనగర్ :** మండలంలోని అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శనివారం మహిళలను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపి వో సురేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు లేకుంటే సృష్టి లేదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్మికులకు సన్మానం**

**బాన్సువాడ(నసురుల్లాబాద్) :** బాన్సువాడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ మున్సిపాలిటీ మహిళా కార్మికులకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారి సేవలను ఎప్పుడు ఎవరు మర్చిపోలేని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోచి గణేష్, సాయిబాబా, గౌస్, కార్యకర్తలు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

**సాధన ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అవగాహన**

**భిక్కనూర్ :** మండలంలోని జంగంపల్లి గ్రామంలో ఉన్నా మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే పాఠశాలలో సాధన ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని, ఎంచుకున్న రంగంలో తమదైన ముద్ర వేస్తూ సక్సెస్ అందుకుంటున్నారన్నారు. మహిళలు ఎవరికీ తీసిపోరని నిరూపించు కుంటున్నారని అన్నారు. వివిధ రంగాలలోని మహిళలు సాధించిన విజయాలను గుర్తించడానికి, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధన ఆర్గనైజషన్ కో ఆర్డినేటర్ గిరిజ, సిఎంఎసద వినేందర్, తదితరులు పాల్గొన్నారు.

**ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానం**

భిక్కనూరు పట్టణ కేంద్రంలోని ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్య వైశ్య మహిళలు నగరేశ్వర ఆలయంలో మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని చర్చించారు. అనంతరం ఆట పాటలు నిర్వహించి మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

### మహిళా పోలీస్ సిబ్బందికి సన్మానం



**భిక్కనూర్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం భిక్కనూరు సర్కిల్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో మహిళా పోలీస్ సిబ్బందిని సిఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు శాలువతో సన్మానించారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

### పోలీస్ సిబ్బందికి ఘన సన్మానం..



**నసురుల్లాబాద్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నసురుల్లాబాద్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి స్టేషన్ ఎస్ఐ లావణ్య ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలతో సహా వివిధ రంగాల్లో మహిళామణులు సాధించిన విజయాలను గుర్తించి గౌరవించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది బుజ్జి, వెంకట కృష్ణ, కృష్ణ రెడ్డి, సరిచంద్, హరిచంద్ మొహమ్మద్ గోరి, నాగయ్య, వెన్నెల, సవిత, మౌనిక, సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

### పోలీస్ మహిళా సిబ్బందికి సన్మానం



**తాడ్వాయి :** స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం పోలీసు మహిళా సిబ్బందికి ఎస్సై వెంకటేశ్వర్లు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ కొండల్ రెడ్డి, సాయిబాబా, రమేష్, తదితరులు పాల్గొన్నారు.


దోమకొండ: మహిళ పోలీసులను సన్మానించిన పలువురు


తాడ్వాయి: మహిళలను సన్మానించిన పలువురు


లింగంపేట్: ఎల్లారెడ్డిలో..


రామారెడ్డిలో...

## 11న రైతు ధర్నాను జయప్రదం చేయండి

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**

కేంద్ర ప్రభుత్వం (మోడీ సర్కార్) రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఈ నెల 11న జరిగే రైతు ధర్నాను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా ఇంచార్జ్ వి.ప్రభాకర్ పిలుపునిచ్చారు. సంయుక్త కిసాన్ మోర్చా నిజామాబాద్ జిల్లా కమిటీ సమావేశాన్ని కామ్రేడ్ అడికే రాజేశ్వర్ అధ్యక్షతన 8 మార్చ్ కోట గల్లీలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్కెఎం జిల్లా ఇంచార్జ్ వి.ప్రభాకర్ మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలోకి రాకముందు బిజెపి తన ఎన్నికల ప్రణాళికలో తాము అధికారంలోకి వస్తే రైతు ఆదాయాన్ని రెండింతలు చేస్తానని స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేస్తానని పేర్కొన్నారు.. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులని గాలికి వదిలేసి కార్పొరేట్ కంపెనీలకు సీతఊగా మోడీ వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ మావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య, అఖిల భారత రైతు కులి సంఘం రాష్ట్ర నాయకులు భాస్కర్, జిల్లా నాయకులు సాయిరెడ్డి, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ముంబై గంగారం తదితరులు పాల్గొన్నారు.

## కాంతి పాఠశాల ఆధ్వర్యంలో శ్రీ శక్తి.. మదర్స్ మీట్

**నవతెలంగాణ-ఆర్మూర్**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాంతి హైస్కూల్‌లో శనివారం శ్రీశక్తి -మదర్స్ మీట్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పిల్లల మాతృమూర్తులందరినీ గౌరవించుకున్నారు. వారికి రకరకాల ఆటలు ఆడించి ఆనందపరిచి వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ మోటివేషనల్ స్పీకర్ శ్రీహరి తిరునగరి, డాక్టర్ శ్వేత, డాక్టర్ కె క్రాంతి కుమార్ పాల్గొన్నారు. శ్రీహరి తిరునగరి మాట్లాడుతూ మహిళా శక్తికి తిరుగు లేదని, మహిళ లేకపోతే అసలు జీవనమే లేదని వివరించారు. ఈ కార్యక్రమంలో మాతృమూర్తులు విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



ఆర్మూర్: మహిళలను సన్మానించిన పలువురు



బోధన్‌లో...



నిజామాబాద్ సిటీ : పట్టణంలో...



కమ్మర్‌పల్లిలో...

# మహిళల త్యాగం మరువలేనిది

- పలువురు వక్తల వెల్లడి
- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**నవతెలంగాణ-విలేకరుల బృందం**

మహిళల త్యాగం మరువలేనిదని పలువురు వక్తలు అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలుచోట్ల మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచారు. అనంతరం మహిళలు చేస్తున్న సేవలను కొనియాడారు.

**మోపాల్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మహిళ పంచాయతీ కార్యదర్శులకు, మహిళ కారోబార్లకు, మండల కార్యాలయం జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్లకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ముందుకురావాలని పిలుపునిచ్చారు. మహిళలు ప్రతి దానిలో పాలుపంచుకొని ప్రతి పనిని సజావుగా చేసుకోవాలని, మహిళల గొప్పతనాన్ని కొనియాడారు. అలాగే ప్రతి రంగంలోనూ ముఖ్యంగా భారత రాష్ట్రపతి అయిన అత్యుత్తమ స్థానంలో కూడా మహిళలు ఉన్నారని, అంతేకాకుండా త్రివిధ దళాల్లో కూడా వారి పాత్ర మరువలేమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యాలయ సిబ్బంది సూపరింటెండెంట్ ప్రదీప్, భోజారాం, పంచాయతీ కార్యదర్శులు మల్లేష్, నర్సింలు, స్వప్న, కృష్ణవేణి, స్వరూప, పద్మజ మృదుల, సునీత, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్మికులకు సన్మానం**

**ఆర్మూర్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ అధ్యక్షులు పోల్కం వేణు ఆధ్వర్యంలో మున్సిపల్ మహిళా కార్మికులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రివిజన్ చైర్మన్ డికె రాజేష్, జోన్ చైర్మన్ చేపూర్ గణేష్, సభ్యులు అల్జాపూర్ రాజేష్, కోడి స్వామి, గుజరాతి ప్రకాష్, గోపి, క్యాషియర్ టి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**మహిళా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం..**

**కమ్మర్‌పల్లి :** మహిళా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల పథకాలను అమలు చేస్తుందని మండల ఐకెపి ఏపిఎం, సేర్ప్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుంట గంగాధర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో మండలంలోని అన్ని గ్రామాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించా రు. కోనసముందర్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్స వ వేడుకల్లో పాల్గొన్న ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళ ల ఉద్దేశించి ప్రసంగించారు. మహిళలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. మహిళల్లో ఆర్థిక క్రమశిక్షణ అధికంగా ఉంటుందని, ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి రుణాల పరిమితిని పెంచిందని గుర్తు చేశారు.

మహిళలకు రూ.2లక్షల వరకు ఉచితంగా రుణ బీమా సౌకర్యం కల్పించిందని అన్నారు. మహిళా సమాఖ్యల ద్వారా ఆర్టీసీ బస్సుల కొనుగోలు, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు వంటి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. ఆహార శుద్ధి పరిశ్రమలకు 35శాతం సబ్సిడీతో రుణాలు అందిస్తోందని వివరించారు. ఆర్థిక వ్యవహారాలతో పాటు ఆరోగ్యం, పోషణపై మహిళలు ప్రత్యేకంగా దృష్టి సారించాలని అన్నారు. 80 శాతం మంది మహిళలలో రక్తహీనత ఉందని, ప్రతి పది మందిలో 8 మంది హిమోగ్లోబిన్ సాధారణం కన్నా తక్కువగా ఉంటుందన్నారు. హిమోగ్లోబిన్ పెరిగేందుకు సహజంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, మునగాకు, పాలు, పెరుగు, బెల్లం, సీజన్ వారిగా లభించే ఫలాలను భుజించాలని కోరారు. తద్వారా మహిళల్లో రక్తహీనత సమస్య దూరమవుతుందన్నారు. ఇంట్లో ఆడపిల్లలను, మగ పిల్లలను సమానంగా చూడాలని తెలిపారు. ఆడపిల్లలకు పౌష్టికాహార లోపం రాకుండా ఇద్దరికీ సమాన ఆహారం అందించాలన్నారు. మగ పిల్లలకు ఆడపిల్ల లను గౌరవించే విధానాన్ని తల్లిదండ్రులే దగ్గరుండి నేర్పించా లని, తద్వారా మహిళలకు, బాలికలకు బాహ్య ప్రపంచంలో రక్షణ కల్పించేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని కార్యక్రమాల్లో పెద్దపీట వేస్తోందని ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు తదితర అన్ని పథకాలను ఆడవాళ్ళ పేరుతోనే అందజేస్తుందని వివరించారు. కార్యక్రమంలో మహిళలకు ఆరోగ్య, అంగన్వాడీ శాఖల సిబ్బంది పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్, ఐకెపి సిసి వర్ధం శ్రీనివాస్, ఎఎన్ఎం అమృత, కోనసమందర్ గ్రామ మహిళా సమాఖ్యల అధ్యక్షురాల్లు మేఘన, మౌనిక, సమత, నస్రీన్, అంగన్వాడీ సిబ్బంది, వీవోఏలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



నిజామాబాద్ సిటీ: సిపిఐ ఆధ్వర్యంలో వేడుకలు..

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు సన్మానం**

**కమ్మర్‌పల్లి :** అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని హాసకొత్తూర్ గ్రామ పంచాయతీలో గ్రామ మహిళలతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి హాజరైన మహిళ ఉద్యోగులను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. గ్రామానికి చెందిన ఆయా రంగాల్లో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, మహిళ సంఘాల సభ్యులు, గ్రామపంచాయతీ మహిళా పారిశుద్ధ కార్మికులను, గ్రామ మహిళ ఉద్యోగులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో సత్కరించి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నల్లగంటి నర్సయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పడిగేల ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రేవతి గంగాధర్, కాంగ్రెస్ నాయకులు మేడమ్ రమేష్, పడాల మల్లేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**ముప్కాల్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం ముప్కాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లతో పాటు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశావర్కర్లు, ఐకేపీ స్త్రీ మహిళా సమాఖ్య సభ్యులు, సఫాయి కార్మికులకు ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అదేవిధంగా ముప్కాల్ లయబ్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లను సైతం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీవో గౌస్ మోహినోద్దీన్, పంచాయతీ సెక్రటరీ మల్లేష్ యాదవ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల నర్సయ్య, సెక్రటరీ జె.శ్రీనివాస్, మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముస్కు రాజేశ్వర్, జీపీ సిబ్బంది తాహిర్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కంటేశ్వర్: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



మోపాల్‌లో...

**బోధన్ :** అంతర్జాతీయ మహిళల దినోత్సవాన్ని పురస్కరించుకుని సాలూర గ్రామ పంచాయతీ వద్ద సొసైటీ చైర్మెన్ అల్లె జనార్ధన్ పంచాయతీ మహిళ సిబ్బందిని శాలువాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ.. సమాజంలో మహిళల త్యాగం మరువలేనిదని కొనియాడారు.



ముప్కాల్‌లో...



మెండోరాలో...

మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం నవతెలంగాణ దినపత్రికలో వచ్చిన మేఘన అనే మహిళ మేస్త్రీకి అభినందించారు. ప్రభుత్వ పరంగా ఇందిరమ్మ ఇల్లు, ఒంటరి మహిళ పింఛన్ మంజూరి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ పటేల్, సరిడే సాయిలు తదితరులు పాల్గొన్నారు.

**కంఠేశ్వర్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ నగరంలోని అభయ హస్తం కాలనీలో సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నగర అధ్యక్షురాలు మఠం రేవతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అపర్ణను అభయహస్తం కాలనీ మహిళలు శాలువా కప్పి సన్మానించారు. స్వీట్లు పంచుకుని మహిళా దినో త్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నగర అధ్యక్షురాలు మఠం రేవతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అపర్ణ, ఐఎన్‌టియుసి నాయకులు మల్యాల గోవర్ధన్ మాట్లాడారు. ఈ కార్య క్రమంలో అభయ హస్తం కాలనీ నాయకులు మంజుల, స్వరూప, కల్పన, లావణ్య సావిత్రి, లక్ష్మి, కావేరి, కాంగ్రెస్ పార్టీ మ హిళా విభాగం నాయకులు మలైకా బేగం, సుజాత విజయ రాణి, స్వర్ణ, స్వరాజ్యం, భూలక్ష్మి, మీనా పాల్గొన్నారు.

**ఇందూర్ హైస్కూల్‌లో ఘనంగా మహిళల దినోత్సవం..**

**బోధన్ :** మండలంలోని ఆచన్‌పల్లిలో గల ఇందూర్ హైస్కూల్‌లో అంతర్జాతీయ మహిళల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందూర్ హైస్కూల్ కరస్పాండెంట్ కొడాలి కిశోర్ మహిళ ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కెఎస్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

**మెండోరా :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మండలంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లోఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా పాఠశాల విద్యార్థుల మాతృమూర్తులు చాల ఉత్సాహంగా పాల్గొన్నారు. హాజరైన మాతృమూర్తులకు వారి కుమారుల చేత పాద పూజను నిర్వహించారు. వివిధ రకాలైన ఆటల పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ అజ్మత్ పాషా, బహుమతులు అందజేశారు. అజ్మత్ పాషా మాట్లాడుతూ స్త్రీ సృష్టికి మూలం అని కొనియాడారు. స్త్రీల గొప్పతనాన్ని వివరించారు. స్త్రీని ఎల్లవేళలా గౌరవించాలని అన్నారు. స్త్రీ గనుక ఈ లోకంలో లేకపోతే ఒక అమ్మ, కూతురు, సోదరి, ఇల్లాలు, ఒక మంచి స్నేహితురాలు ఇంకా చాల బంధుత్వాలను కోల్పోతామని చెప్పారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు స్త్రీల గొప్పతనాన్ని పాటలు, స్కిట్ల రూపంలో చక్కగా వివరించారు. అలాగే పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయురాళ్ళను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల మాతృమూర్తులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

**నిజామాబాద్ సిటీ :** మహిళలు స్వేచ్ఛ, ఆత్మగౌరవంతో జీవించాలన్న అకాంక్షలను పాలకులు కాలరాస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి తెలిపారు. సిపిఐ జిల్లా కార్యాలయంలో మహిళా నాయకులు సాయమ్మ, భాగ్యలక్ష్మి, కవిత, అంజలిని శాలువాలతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక, సామాజిక మార్పులు తీసుకురావడానికి మహిళలు సన్నద్ధం కావాలని, సమాన పనికి సమాన వేతనం, ఉపాధి ఉద్యోగ హక్కు, చట్టసభలలో ప్రవేశించే హక్కు, పరిశ్రమలలో పనిచేసే వారికి గ్రామీణ మహిళలకు సమాన వేతనం పొందే హక్కు, తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉండడానికి పౌష్టికాహారాన్ని పొందే హక్కు అమలు చేసి అభివృద్ధిలో మహిళ భాగస్వామ్యాన్ని పెంచాలని అన్నారు. కార్యక్రమంలో వివిధ రంగాల్లో పనిచేసే మహిళలు పాల్గొన్నారు.

**తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో..**

మహిళా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ సమస్యలపై పోరాడుతున్న మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్లమెంట్ కన్వీనర్ దేగాం యదాగౌడ్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీలో మహిళలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబునాయుడు, మహిళా సాధికారత కొరకు డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి మహిళలు ఆర్థికంగా ఎదగడానికి, చేసిన కృషి మరువలేనిదన్నారు. ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సగం వాటా ఇవ్వాలని మహిళలకు సమానంగా చూడాలని ఆనాడే అన్నారని తెలిపారు. అలుపెరుగని ప్రతి మహిళకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, సోదరీ సోదరీమణులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మహిళ నాయకురాలు లక్ష్మీ యాదవ్, చెన్నమ్మ బిందు, విజయలక్ష్మి, కాంతా బాయ్, రషీద, దివ్య, కమలాబాయి, మాజీ అర్బన్ ఇంచార్జ్ వినోద్ కుమార్, అంబిక సత్యనారాయణ, బొబ్బ నరసింహారావు, కోయడి నరసింహులు, యువ నాయకులు ఏళ్ళంకి పురుషోత్తం, కౌన్సిలర్ రమేష్, గంగోనే రాజేశ్వర్, వేముల నాగేశ్వరరావు, ట్రైలర్ రమేష్, అజీజ్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

**భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో..**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో నిజామాబాద్ పట్టణంలోని సుభాష్ నగర్ పోస్ట్ ఆఫీస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తపాలా శాఖ అసిస్టెంట్ సూపర్డెంట్ వై.సురేఖ హాజరై అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల కిష్టయ్య మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. దీని అంతటికి కారణం మహిళల అత్యున్నత విద్య కారణమని అన్నారు. అందుకే మహిళల విద్యను తల్లిదండ్రులు, ప్రభుత్వాలు ప్రోత్సహించాలని అన్నారు. అసిస్టెంట్ సూపరింటెండెంట్ సురేఖ, పీ.ధనలక్ష్మి శాలువాతో సన్మానించారు. భీమ్ ఆర్మీ అధ్యక్ష కార్యదర్శులు మాదాలే అజయ్, బత్తుల కృష్ణయ్య పూల బోకే ఇచ్చి సన్మానించారు. అనంతరం కేకు కట్ చేసి సుభాష్‌నగర్ పోస్ట్ ఆఫీస్‌లోని మహిళా సిబ్బందిని అసిస్టెం ట్ సూపరింటెండెన్ టెంట్ సురేఖ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ పోస్ట్ మాస్టర్ గంటా రాజన్న దత్తాత్రి, సురేష్. పోస్ట్‌మెన్ సిబ్బంది, భీమ్ ఆర్మీ పట్టణ అధ్యక్షులు విజయ్ సాలుంకే తదితరులు పాల్గొన్నారు.

**జెసిఐ ఇందూరు ఆధ్వర్యంలో..**

**కంఠేశ్వర్ :** జేసీఐ ఇందూరు ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని వీఎన్నార్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కానిస్టేబుళ్ళతో పాటు జేసీఐ వ్యవస్థాపక అధ్యక్షురాలు కళాలలితను సన్మానించారు. అనంతరం వీఎన్నార్ పాఠశాల విద్యార్థుల మాతృమూర్తులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. జేసీఐ అధ్యక్షురాలు పి..గౌతమి మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి జైపాల్ కాలే, పూర్వాధ్యక్షులు గంగాదాస్, యాదేష్‌గౌడ్, లావణ్య నయన్, జెసిఐ సభ్యులు సుకన్య, ప్రసన్న, రమాదేవి, రమ్య, వీణ పాల్గొన్నారు.

**మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన చిన్నారులు**

**మోపాల్ :** గ్రామానికి చెందిన చిన్నారులు (విద్యార్థులు) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామంలోని పాఠశాలలో గల చదువుల తల్లి సరస్వతి దేవిని నమస్కరిస్తూ పూజించారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



కమ్మర్‌పల్లి: మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న మహిళలు



మోపాల్: మహిళలను సన్మానించిన పలువురు



కంఠేశ్వర్: జెసిఐ ఆధ్వర్యంలో...

## 10 నుంచి ఇంటర్ సంస్కృతం మూల్యాంకనం ప్రారంభం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మార్చి 10 నుంచి ఇంటర్ సంస్కృతం జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభమవుతుందని జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపూడి రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ జిల్లా విద్య అధికారి కార్యాలయంలోని మూల్యాంకన కేంద్రంలో సంస్కృతం బోధించే అధ్యాపకులు అందరూ ఉదయం తొమ్మిదిన్నర గంటలకు రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. అన్ని ప్రైవేట్ కళాశాలలో సంస్కృతం బోధిస్తున్న అధ్యాపకులు వెంటనే తమ కాలేజ్ లాగిన్‌ల నుంచి నియామకపత్రాలను ప్రింట్ తీసుకొని పదవ తేదీన మూల్యాంకన కేంద్రంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. మూల్యాంకనం చేసేందుకు అధ్యాపకులను వెంటనే ఆయా కళాశాలల ప్రిన్సిపాల్‌లు రిలీవ్ చేయాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు. సంస్కృతం బోధించే అధ్యాపకులను వెంటనే రిలీవ్ చేయని కళాశాలల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్‌లపై ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్య అధికారి స్పష్టం చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్యమేళా

- 154 మందికి వైద్య పరీక్షలు

నవతెలంగాణ-ధర్పల్లి



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్యులచే ప్రతినెల రెండవ శనివారం ఆరోగ్య మేళా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. జిల్లా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మహిళల ప్రత్యేక వైద్యురాలు డాక్టర్.సుభంగీ, చర్మ వ్యాధి నిపుణులు డాక్టర్.నరేష్ కుమార్‌లచే ఆరోగ్యమేళా నిర్వహించారు. ఈ ఆరోగ్యమేళాకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చారు. ఇందులో స్త్రీ సంబంధిత రోగులు 61, చర్మ వ్యాధి సంబంధిత వ్యాధుల రోగులు 37, సాధారణ రోగులు 56, మొత్తం 154 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మౌనిక, డాక్టర్ సుభంగీ, డాక్టర్ నరేష్ కుమార్, సిబ్బంది, కృష్ణ, మురళి, సంతోష్, వాజీద్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ సేవలు

- ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి
- నర్సింగ్ స్కూల్ కోసం స్థల పరిశీలన

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని లయన్స్ కంటి ఆసుపత్రిలో నూతనంగా అందుబాటులోకి వచ్చిన రాజీవ్ ఆరోగ్య శ్రీ సేవలను ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి లాంఛనంగా శనివారం ప్రారంభించారు. కొత్తగా నెలకొల్పిన మినరల్ వాటర్ ప్లాంట్‌కు ప్రారంభోత్సవం చేశారు. నూతనంగా నిర్మించదల్చిన లయన్స్ జనరల్ హాస్పిటల్ కోసం కంటి ఆసుపత్రి పక్కనే అందుబాటులో గల స్థలాన్ని పరిశీలించారు. అధునాతన సదుపాయాలతో కూడిన మొబైల్ ఐ స్క్రీనింగ్ వ్యాన్‌ను సందర్శించి, ఈ సంచార వాహనం ద్వారా గ్రామీణ ప్రజలకు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. గడిచిన పాతికేళ్ల నుంచి ట్రస్టు ఆధ్వర్యంలో బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి ద్వారా నామమాత్రపు రుసుముతో ప్రజలకు నేత్ర వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో పేద ప్రజలకు పూర్తి స్థాయిలో ఉచితంగా కంటి ఆపరేషన్లు జరగాలనే ఉద్దేశంతో లయన్స్ ఆసుపత్రికి రాజీవ్ ఆరోగ్య శ్రీ సేవలను వర్తింపజేయడం జరిగిందన్నారు. నేత్ర చికిత్సలతో పాటు ఇతర వైద్య సేవలను కూడా విస్తరించేలా లయన్స్ జనరల్ ఆసుపత్రి ఏర్పాటుకు ట్రస్టు నిర్వాహకులు ముందుకు రావడం పట్ల ఎమ్మెల్యే వారిని అభినందించారు. లయన్స్ జనరల్ హాస్పిటల్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించేందుకు చొరవ చూపుతామని తెలిపారు. కాగా ప్రభుత్వ నర్సింగ్ స్కూల్ నిర్మాణం కోసం బోధన్ పట్టణ శివారులోని అంబం గేట్ వద్ద గల ఎస్.ఎస్.ఎఫ్ స్థలాన్ని ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు. రోడ్డు, రవాణా వసతి వంటి వాటికి అనువైన వాతావరణం ఉండడాన్ని గమనించిన కలెక్టర్, సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని స్థానిక అధికారులకు సూచించారు. వీరి వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, డీఈఓ అశోక్, తహసీల్దార్ విఠల్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.



మినరల్ వాటర్ ఫ్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## అబద్దాలు ప్రచారం చేసి చులకన కావొద్దు

- కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చెలిమెల నర్సయ్య



మాట్లాడుతున్న చెలిమెల నర్సయ్య

నవతెలంగాణ-ధర్పల్లి

కాంగ్రెస్ పార్టీపై ప్రతిపక్షాల నాయకులు అబద్ధపు ప్రచారం చేస్తూ ప్రజల్లో చులకన కావొద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చెలిమెల నర్సయ్య ప్రతిపక్ష పార్టీల నాయకులకు హితవు పలికారు. శనివారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా బీజేపీ పార్టీ నాయకులు పనిగట్టుకొని కాంగ్రెస్ పార్టీపై, తమ ఎమ్మెల్యే భూపతిరెడ్డిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇది మానుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ మల్లికార్జున్, నాయకులు పుప్పాల సుభాష్, చెలిమెల శ్రీనివాస్, అబ్దుల్ హమీద్, రమేష్ గౌడ్, రాకేష్, పోతరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగల ముఠాలో ఇద్దరు అరెస్టు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో అంతర్రాష్ట్ర దొంగల ముఠాకి చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. శనివారం పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి వివరాలు వెల్లడించారు. మహారాష్ట్ర, నాందేడ్ జిల్లా, నర్సి పట్టణానికి చెందిన షేక్ ఇమ్రాన్ ఇస్మాయిల్ , షేక్ వాజిద్ అనే ఇద్దరు వ్యక్తులు గత రెండున్నర మూడు సంవత్సరాల నుండి కామారెడ్డి పట్టణంలో దేవనపల్లి ఏరియాలలో వివిధ ఇండ్లలో దొంగతనాలు చేస్తూ, దొంగతనం చేసిన సొత్తుని దెగ్లూర్ ఏరియా లో వ్యక్తులకు విక్రయించారు. దాదాపుగా 30 - 40 ఇండ్లలో తాళం పగలగొట్టి దొంగతనాలు చేసినట్టుగా విచారణలో తేలింది. శనివారం ఉదయం సైతం దొంగతనం చేసేందుకు రాగా.. రైలే స్టేషన్ ఏరియాలో పట్టుకున్నట్టు తెలిపారు. దొంగతనం చేసిన ఆభరణముల రికవరీ, మిగతా వారిపై తదుపరి విచారణ అనంతరం చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. ఈ నిందితులను పట్టుకోవడంలో కామారెడ్డి సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ ఉస్మాన్, సిబ్బంది సురేందర్, రవి, గణపతి, శ్రవణ్, రాజేందర్, కిషన్ లు, పట్టణ సీఐ, రూరల్ సీఐ, రూరల్ ఎస్ఐ లు, సిబ్బంది కష్టపడి, ఆధారాలతో సహా పట్టుకోగా.. వీరిని జిల్లా ఎస్పీ , ఏఎస్పీ లు ప్రత్యేకంగా అభినందించినట్టు తెలిపారు.

## బీర్కూర్ బాధితులకు అండగా ఉంటా

నవతెలంగాణ-బీర్కూర్ (నసురుల్లాబాద్)

విద్యుద్ఘాతంతో సర్వస్వం కోల్పోయిన బాధితులకు అండగా ఉంటామని రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బీర్కూర్ దళితవాడలో మూడు పెంకుటిల్లు దగ్ధమై సర్వస్వం కోల్పోయి రోడ్డును పడ్డ బాధితులను ఆదుకోవడానికి మానవతా దృక్పథంతో మాజీ మంత్రి రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు పోచరం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచరం భాస్కర్ రెడ్డి శనివారం బీర్కూర్ మండలం కేంద్రంలో అగ్ని బాధిత నివాసలకు వెళ్లి అగ్ని బాధితులకు ఓదార్చారు. కుటుంబాలకు తన వంతుగా ఒక్కో కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు.

ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఘాతంతో కాలిపోయిన మూడు కుటుంబలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మించి ఇస్తాను అని భరోసా కల్పించారు. ఎల్లప్పుడూ తాను అండగా ఉంటారని వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శామల మియపురం శశికాంత్ మాజీ ఎంపీటీసీ సందీప్, విజయ్, ప్రకాశ్ తదితరులున్నారు.

# తెలంగాణ సిఖ్ సొసైటీ సేవలు ప్రశంసనీయం

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ సిఖ్ సొసైటీ ద్వారా అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అభినందించారు. తెలంగాణ సిఖ్ సొసైటీ వుమెన్ డెవలప్మెంట్ హబ్ శంకుస్థాపన కార్యక్రమాన్ని పురస్కరించుకుని శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్‌లో గల ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ పక్కన ఉచిత నేత్ర, దంత వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్య అతిథిగా విచ్చేసి, వైద్య శిబిరాలు ప్రారంభించగా, తెలంగాణ సిఖ్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు, రిటైర్డ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీ.జీ.పీ) తేజ్ దీప్ కౌర్ పాల్గొన్నారు. వైద్య శిబిరాలను ప్రారంభించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ సిఖ్ సొసైటీ ద్వారా చేపడుతున్న సహాయ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పాములబస్తీలో గల గురుద్వారాలో కలెక్టర్, రిటైర్డ్ డీజీపీ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. తెలంగాణ సిఖ్ సొసైటీ వుమెన్ డెవలప్మెంట్ హబ్‌కు శంకుస్థాపన చేశారు. గురుద్వారాకు ఆనుకుని రేకుల షెడ్లలో నివాసాలు ఉంటున్న సిక్కు కుటుంబాల ఇళ్లను సందర్శించి వారి జీవన స్థితిగతులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అర్హులైన వారికి పక్కా ఇళ్లు మంజూరు చేయాలని రిటైర్డు డీజీపీ కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమాల్లో సిఖ్ సొసైటీ ప్రతినిధులు దర్శన్‌సింగ్, మహేందర్ సింగ్, దీప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



గురుద్వారాలో ప్రార్థనల్లో పాల్గొన్న కలెక్టర్

# ఉత్సవం కాదు.. శ్రామిక మహిళా పోరాట దినం

- న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య
- పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో సభ అనంతరం ర్యాలీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మహిళా దినోత్సవం కేవలం ఉత్సాహంతో చేసుకొనే పండగ కాదు.. ఎందరో మహిళల పోరాటాలను స్మరించుకునే రోజు అని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ద్వారకానగర్ కార్యాలయంలో సభ అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సభకు ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ఆకుల పాపయ్య హాజరై మాట్లాడుతూ.. అన్నిటినీ వక్రీకరించినట్లు పాలకులు ఈ అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినాన్ని ఉత్సవంగా మార్చి మహిళలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. పాలకులు తమ సంపదను పెంచుకోవడానికి ఆయుధాలను అమ్ముకోవడానికి అమాయక ప్రజల మధ్యన దేశాల మధ్య యుద్ధాలను సృష్టిస్తున్నారని, అందులో భాగంగానే గాజా, ఉక్రెయిన్ యుద్ధమని చెప్పారు. ఉక్రెయిన్‌లోని ఖనిజ సంపదను దోచుకోవడానికి యుద్ధం పేరు మీద రష్యా, సంధి పేరు మీద అమెరికా ప్రయత్నిస్తున్నాయని అన్నారు. మనదేశంలో మనువాద పాలకులు మతాల మధ్య చిచ్చుపెట్టి శాంతి భద్రతలను దెబ్బతీసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. అమాయక గిరిజనుల సంస్కృతి పై దాడి చేసి వారి సంపదను దోచుకోవడానికి మణిపూర్, నాగాలాండ్‌లాంటి చోట్ల మారణ హోమాన్ని సృష్టిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భారతి, నిజామాబాద్ డివిజన్ అధ్యక్షురాలు వేల్పూర్ లక్ష్మి, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షురాలు చిట్టెక్క, నిజామాబాద్ నగర అధ్యక్ష కార్యదర్శులు నీలం లక్ష్మి, జి.సంజన జిల్లా నాయకులు డి.రాధ, సబిత, ఆకుల స్వప్న, మానస, రేఖ తదితరులు పాల్గొన్నారు.

## 12న శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో వేలం పాట

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని జానకంపేట్ గ్రామ చివర్లో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ దేవస్థానంలో ఈనెల 12న బుధవారం ఉదయం 10 గంటలకు వేలం పాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ కార్యనిర్వాహణ అధికారి గుంజుపల్లి వేణు తెలిపారు. ఈనెల 29న శనివారం అమావాస్య సందర్భంగా వేలంపాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కొబ్బరికాయలు, పూజ సామగ్రి, నవధాన్యాలు విక్రయించుకునే చిరు వ్యాపారి, నగదు రూ.5000, లడ్డు, పులిహోర విక్రయించే చిరు వ్యాపారి రూ.5000, అలాగే సైకిల్‌స్టాండ్ ఏర్పాటు చేసుకునే వారు నగదు రూ.1000 నగదును ఆలయ కమిటీ కార్యనిర్వహణ అధికారికి చెల్లించి ఈనెల 12న జరిగే వేలం పాటలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వికలాంగుల కోసం విరాళం

నవతెలంగాణ-కంఠేశ్వర్

స్థానిక మారుతి నగర్‌లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో సంకట విమోచన హనుమాన్ మందిర్ వినాయక నగర్ సభ్యులు దివ్యాంగుల కొరకు రెండు క్వింటాళ్ల బియ్యం, 30కిలోల పప్పు, 8 కిలోల చింతపండు విరాళంగా శనివారం అందించారు. కార్యక్రమంలో సంకట విమోచన హనుమాన్ మందిర్ సభ్యులు కె.రామనారాయణ, ఏ.జగడయ్యా, కుందెన తులసి దాసు, మచ్చ రామచందర్, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, అంధుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, దివ్యాంగ బాలలు, సిబ్బంది పాల్గొన్నారు.

## సాలూరలో డప్పులతో ర్యాలీ

నవతెలంగాణ-బోధన్

ఎస్సీ వర్గీకరణలో భాగంగా షమీమ్ అక్తర్ ఇచ్చిన నివేదికలో ఉన్న లోపాలను సవరించి అన్ని కులాలకు రిజర్వేషన్లు అందేలా చూడాలని కోరుతూ శుక్రవారం రాత్రి సాలూర మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డప్పులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మంత్రి వర్గంలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని, ఎస్సీ వర్గీకరణను 3 గ్రూపులుగా కాకుండా ఏబీసీడీ అనే 4 గ్రూపులుగా విభజించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు శంకర్, జిల్లా నాయకులు పోచిరాం, గ్రామ అధ్యక్షులు సుభాష్, రాజు, మండల ప్రధాన కార్యదర్శి రెడ్డి దిలీప్ మాదిగ, ప్రచార కార్యదర్శి రెడ్డి శ్యామ్ రావు మాదిగ, మండల సభ్యులు రెడ్డి నాగేష్ మాదిగ, చంటి మాదిగ, రవి మాదిగ, పానుగంటి సాయిలు, లస్మయ్య లింబయ్య పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆదేశాల మేరకు డిచ్‌పల్లి మండల కేంద్రంలోని ఘన్పూర్‌లోని ఇస్లాంపూరలో 10లక్షలతో, ఇందల్‌వాయి మండలంలోని ఇందల్‌వాయి గ్రామంలో ఎన్ఆర్‌జిఎస్ నిధుల నుండి 15 లక్షల నిధులతో పలు వీధులలో సిసి రోడ్ల నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్యారి నవీన్ గౌడ్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ జితేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ షాదుల్లా తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిసి రోడ్డుకు నిధులు మంజూరు చేసిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్‌రెడ్డి సంతోష్‌రెడ్డి, పిఆర్ఎఈ శ్రీధర్, మాజీ ఎంపీటీసీ సవిత రామకృష్ణ, డాక్టర్ లింబాద్రి, హరీష్ పటేల్, కొండూరు సాయిలు, భజేందర్, దేవేందర్, రమేష్, మహమ్మద్ ఆఫీస్, ప్రసాద్, అహ్మద్ పాష, ముస్తాక్, ఇలియాస్, బాబా తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు

- ఘనంగా మహిళా దినోత్సవం
- శాలువాలతో ఘన సన్మానాలు

నవతెలంగాణ-విలేకరుల బృందం



డిచ్‌పల్లి : మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానం



కంఠేశ్వర్ : మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

**బోధన్** : మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపంలో నిర్వహించారు. అంతర్జాతీయ మహిళల దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో పాల్గొని మహిళల ఉద్యోగులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి వారికి సహకరించారని తెలిపారు. అన్ని వర్గాల మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మైనారిటీ కమీషన్ చైర్మేన్ తాహేర్, వ్యవసాయ కమీషన్ సభ్యులు గడుగు గంగాధర్, నూడా చైర్మెన్ కేశవేణు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ఏసీపీ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**కంఠేశ్వర్** : మహిళలందరికీ నిజామాబాద్ మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, నగర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రేవతి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష, ఆశాబీ, గాజుల సుజాత, మలైకా బేగం, విజయ రాణి, అపర్ణ, మీనా, తదితరులు పాల్గొన్నారు.

**రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో..**

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్‌లో సేవలు అందిస్తున్న మహిళా ఉద్యోగులను సన్మానించారు. అనంతరం రెడ్‌క్రాస్ చైర్మన్ బుస్సా ఆంజనేయులు మాట్లాడుతూ.. అమ్మగా మనకు జన్మనిచ్చి, అక్కగా, చెల్లిగా ప్రేమను పంచి, భార్యగా తన జీవితాన్నే ధారపోసి, బిడ్డగా అనురాగం పంచుతూ.. వివిధ రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, కోశాధికారి కరిపే రవీందర్, జిల్లా కార్యదర్శి గోక అరుణ్ బాబు, నిజామాబాద్ డివిజనల్ చైర్మన్ డా.శ్రీశైలం, బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ డా.రాజేష్, పీ.ర్.ఓ బొద్దుల రామకృష్ణ, రెడ్‌క్రాస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**ఆయుష్ ఆధ్వర్యంలో..**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ గ్రౌండ్‌లోని యోగ కేంద్రంలో కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్ విభాగం జిల్లా ఇన్చార్జి డాక్టర్ గంగాదాస్, ఆయుష్ విభాగం మహిళా ఉద్యోగులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆయుష్ డిపిఎం వందన, ఆయుష్ ఫార్మ శిస్టలు న్యవనంది పురుషోతం, ఉమ్మాప్రసాద్ యోగ శిక్షకులు విజయ భాస్కర్, సంగీత, యోగ సాధకులు పాల్గొన్నారు.

**తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో..**

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విద్యావేత్త డాక్టర్ నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు తమకు ఓటు హక్కు కావాలని, సమాన పనికి సమాన వేతనం, పని గంటలు తగ్గించాలని పోరాటం చేసిన ఫలితంగా మహిళా దినోత్సవం వచ్చిందన్నారు. ఈ సభలో జన విజ్ఞానవేదిక నాయకులు విజయానందరావు మాట్లాడుతూ.. మహిళలు అంటే కేవలం వంటింటికే పరిమితం కాదని, అనేక రంగాల్లో తాము సైతం మగ వారితో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలను ఘనంగా సన్మానించారు.

**మహిళ పోలీసులకు సన్మానం...**

మహిళా దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న తోటి మహిళా ఉద్యోగులను రైల్వే ఎస్సై సాయిరెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

**బీసీ బాలికల హాస్టల్‌లో..**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్‌లోని బీసీ బాలికల హాస్టల్‌లో లయన్ సహారా ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లయన్ సూర్య భగవాన్ హాజరై మాట్లాడుతూ.. స్త్రీలు ఆదిపరాశక్తి సమాజంలో ఆర్థిక స్వాతంత్రం, సాంస్కృతికంగా అభివృద్ధి చెందాలని విద్యార్థినీలు ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా అనేక రంగాలలో అభివృద్ధి చెందాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఐదుగురు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షులు నరసింహారావు, కార్యదర్శి ధనుంజయ రెడ్డి, ఉపాధ్యక్షులు రామారావు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

**రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో...**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బర్కత్పురా నందుగల రోటరీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించినట్టు అధ్యక్షులు బిరెల్లి విజయరావు తెలిపారు. ముఖ్య అతిథిగా ఇన్నర్ వీల్ డిస్ట్రిక్ట్ 315 చైర్మన్ ప్రేమలత హాజరయ్యారు. ఈ సందర్భంగా నగరంలోని ప్రముఖ విద్య వేత్త రోటరీ క్లబ్ సభ్యులు ఎన్.ప్రసన్నకుమారి, ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు రోటరీ సభ్యులు డాక్టర్ జి.పద్మినిరెడ్డి, ప్రముఖ సోషల్ యాక్టివిస్ట్ శ్రీమతి కల్పనా ఠాకూర్, ప్రముఖ ఫోక్ సింగర్ శ్రీమతి సీత (హెూంగార్డ్) ఘనంగా మెమెంటో శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ సభ్యులు బాస ప్రకాష్, శ్రీకాంత్ జవర్, భరత్ పటేల్, హరి ప్రసాద్, యం.వి.ప్రసన్న, వేద్ ప్రకాష్ మిట్టల్, రామకృష్ణ, ఆకుల అశోక్, జ్ఞాన ప్రకాష్, పవన్ పాండే, శ్రీరామ్ సోనీ, జుగల్ సోనీ, శ్రీనివాసరావు, బాబురావు రామ్మోహన్రావు, జితేంద్రమాలాని, గణేష్ పాల్గొన్నారు.

**మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి..**

**ఆర్మూర్** : కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి, సాధికారతకు పెద్దపీట వేస్తుందని తాజా మాజీ చైర్‌పర్సన్ లావణ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్య, రాజకీయాలు, ఉద్యోగాలు, వ్యాపారం, క్రీడలు, కళలు అన్ని రంగాల్లోనూ మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారన్నారు. మహిళలు తలుచుకుంటే సాధ్యం కానిది లేదని తెలిపారు.

**బాల్కొండ** : లయన్స్ క్లబ్ ఆఫ్ బాల్కొండ ఫోర్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం పలు మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు అందే వెంకటగిరి మాట్లాడుతూ.. మహిళలు అనే భేదం లేకుండా మహిళలను గౌరవిస్తూ అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ వారిని ప్రోత్సహించాలని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు అందే వెంకటగిరి, సెక్రెటరీ ద్యావతి పోశెట్టి, ట్రేజరర్ కటిక శ్రీనివాస్, డిస్ట్రిక్ చైర్మన్లు చౌటి కిషన్, భూస రత్నాకర్, సభ్యులు కళ్యాణ్ రాజేందర్, మెడికల్ నరేందర్, లింగాగౌడ్‌లు పాల్గొన్నారు.

**మహిళలు ఆత్మస్థైరంతో ముందుకు రావాలి..**

**ఎడపల్లి** : మహిళలు ఇంటికే పరిమితం కాకుండా ఆత్మస్థైర్యంతో అన్ని రంగాలలో రాణించేందుకు ముందుకు రావాలని విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, జెడ్పీ తాజా మాజీ ఉపాధ్యక్షురాలు రజిత అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ మాధవి పాఠశాల కరస్పాండెంట్ మల్లెపూల సురేష్ గౌడ్ మాధవిల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు తమలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి వివిధ క్రీడ పోటీలలో పాల్గొనాలన్నారు. పాఠశాలలోని మహిళ ఉపాధ్యాయులను అభినందించారు. జడ్పీ చైర్మన్ రజిత మాట్లాడుతూ.. మహిళలు సమాజానికి మరింత సేవ చేయాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్ సురేష్ గౌడ్ పాఠశాలలో చదువుతున్న బాలబాలికల తల్లులకు(మహిళలకు), మహిళా దినోత్సవ సందర్భంగా వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మంగల్‌పాడ్ లింగం, పాఠశాల ఉపాధ్యాయులు, బాలబాలికల తదితరులు పాల్గొన్నారు.

**డిచ్‌పల్లి** : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందల్‌వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి, తిర్మన్‌పల్లి, డిచ్‌పల్లి మండలంలోని సుద్దపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, అంగన్‌వాడీ టీచర్లకు, ఆశావర్కర్లకు, ఐకేపీ స్త్రీ మహిళా సమాఖ్య సభ్యులతో పాటు సఫాయి కార్మికులతో గ్రామ సభ, సమావేశం నిర్వహించారు. పలువురిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఓ శ్రీనివాస్ గౌడ్, ఎంపిఓ రాజ్ కాంత్‌రావు, పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్, బి.కవిత పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సంధ్య, కారోబర్లు సురేష్, పి నరేందర్, వివో మౌనిక, ఆశా కార్యకర్తలు బండ ప్రమీల, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 'సత్యసాయి' బైక్ ర్యాలీ

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని సత్యసాయి యువజన విభాగం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించినట్టు సత్యసాయి సమితి మండల అధ్యక్షుడు మల్లారి శ్రీనివాస్ శనివారం తెలిపారు. రాష్ట్ర యువజన పర్తి యాత్ర సందర్భంగా మండలంలోని రేకులపల్లి నుంచి దుబ్బాక, ధర్పల్లి, వాడి, హెూన్న జీపేట్ వరకు బైక్‌ర్యాలీ నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని ఆయాగ్రామాల సత్యసాయి భక్తులు పాల్గొన్నారు.